# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-6 జనవరి 12, 2015

నాలుగు రోజుల పాటు వరంగల్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వరంగల్ నగరంలో చేపట్టాల్సిన చర్యలపై సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, సిఎంఒ ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, వరంగల్ మున్సిపల్ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, గృహనిర్మాణ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వరంగల్ నగరం బాగా అభివృద్ధి చెందే నగరమని, దీన్ని ఇప్పటి నుండే చక్కగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించే సర్ఫరాజ్ ఎక్కువ శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు, విభిన్న రకాల వస్త్ర సంబంధ ఉత్పత్తులు అందించే టెక్స్‌టైల్ పార్కును వరంగల్‌లో పెడుతున్నామని, ఆ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. తాను 6 కాలనీలల్లో భూమి పూజ చేసి వచ్చానని, అక్కడ పేదల గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని చెప్పారు. మరో రెండు చోట్ల కూడా నివేదికలు అందించాలని వెల్లడించారు. గృహాలకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు. గృహాలు నాణ్యతతో నిర్మించాలని చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం